తమిళనాడులోని సవిత ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టరేట్ పట్టాను అందుకున్న ఖాదర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు ముస్తఫా

ఇంజినీరింగ్ అధ్యాపకుడికి డాక్టరేట్

- **విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ పంపిణీపై పరిశోధన**

దేవరకొండ, డిసెంబర్ 10: స్థానిక ఖాదర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అధ్యాపకుడిగా పని చేస్తున్న ముస్తఫాకు డాక్టరేట్ ప్రదానం చేశారు. శనివారం తమిళనాడుకు చెందిన సవిత ఇంజినీరింగ్ కళాశాలలో వైస్ చాన్సలర్ రంగనాథ్ డాక్టరేట్ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ పంపిణీపై పరిశోధనలు చేసినట్లు తెలిపారు. డాక్టరేట్ పట్టాను అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముస్తఫాను ఖాదర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఖలీల్, అధ్యాపకులు ఆదివారం ఆయనను అభినందించారు.

పెద్దదేవులపల్లి జడ్పీహెచ్ఎస్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

త్రిపురారం, డిసెంబర్ 10: మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 -97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకొని కన్నీరు పెట్టుకున్నారు. ఎన్నో ఏండ్ల తర్వాత ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. హెచ్ఎంలు రవికుమార్, వెంకట్‌రెడ్డి, రామచంద్రరావు, రమేష్, లక్ష్మిప్రసన్న, రజిత, నాగమణి, ప్రమీలబాయి, జయమ్మ, బచ్చు రంగయ్య, గోపగాని రాము, సైదులు, అంబటి వెంకన్న, చంద్రశేఖర్, నాతి రమేష్, అన్వర్, సురేందర్, రాజబాబు, శ్రీను పాల్గొన్నారు.

25 ఫీట్ల లోతులోనే జలధార

- **మూడించుల నీళ్లు పోస్తున్న బోరు**

త్రిపురారం, డిసెంబర్ 10: మండలంలోని లోక్యాతండాకి చెందిన రైతు హన్మంతునాయక్ వ్యవసాయ పొలంలో 25 ఫీట్ల లోతులోనే ఆదివారం నీళ్లు పడ్డాయి. బోరు మూడించుల నీళ్లు పోస్తున్నాయని, దీని ద్వారా మూడు నుంచి ఐదెకరాల పొలం పండించుకోవచ్చని రైతు తెలిపారు. భూగర్భజలాలు ఇంతపైన ఉండడం ఆనందకర విషయమని అన్నారు. గ్రామంలో 30 నుంచి 45 ఫీట్ల లోపు ప్రతి రైతుకు బోరు పడుతుందని చెప్పారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటే భూగర్భజలాలు ఇంకిపోవని రైతు హన్మంతునాయక్ పేర్కొన్నారు.

రైతు పొలంలో మూడించులు పోస్తున్న బోరు

పులిమామిడి వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్‌లో పుష్కలంగా ఉన్న నీళ్లు

చెక్‌డ్యామ్‌తో జలకళ

హాలియా: అనుముల మండలం పులిమామిడి గ్రామం వద్ద హాలియా వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగాయి. వాగులో నీటి నిల్వ పెరగడంతో పులిమామిడి, మారేపల్లి కేకేకాల్వ గ్రామాల్లో భూగర్భజల మట్టం సంవృద్ధిగా పెరిగింది. ఈ ఏడాది సాగర్ జలాశయానికి వరద రాకపోవడంతో ప్రభుత్వం ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేయలేదు. చెక్ డ్యామ్‌లో నీరు పుష్కలంగా ఉండటంతో రైతులు యాసంగిలో మళ్లీ వరి సాగుకు సిద్ధమయ్యారు.

శివాలయంలో కార్తీక పూజలు

మేళ్లచెర్వు, డిసెంబర్ 10 : కార్తీక మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ఆకాశదీప ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు. స్థానిక సంతసోమేశ్వర, వేంకటేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాల్లో హోమాలు, ఆకాశదీప పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిత్య కళ్యాణం

మఠంపల్లి, డిసెంబర్ 10 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు శుక్రవారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుడ వాహనంపై స్వామిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్ కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై స్వామి వారి ఊరేగిస్తున్న అర్చకులు

యాసంగి సాగుకు సాగర్ నీరు విడుదల చేయాలి

నేరేడుచర్ల, డిసెంబర్ 10 : యాసంగి సీజన్ ప్రారంభమైనందున వరి సాగుకు ప్రభుత్వం వెంటనే సాగర్ నీరు విడుదల చేయాలని పలువురు రైతులు కోరారు. పట్టణంలో విలేకరులతో ఆదివారం వారు మాట్లాడుతూ ఇప్పటికే నార్లు ఎదిగి నాటు వేసేందుకు సిద్ధంగా ఉన్నా నీరు సక్రమంగా లేక అనుకున్న సమయానికి నాట్లు వేయలేక పోతున్నామన్నారు. రైతుల బాధలను ప్రభుత్వం అర్థం చేసుకుని సాగర్ నీరు విడుదల చేయాలన్నారు. అప్పుడే రైతులు అనుకున్న సమయానికి నాటు వేసి మంచి దిగుబడులు సాధిస్తారని తెలిపారు.

కిట్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

కోదాడ టౌన్, డిసెంబర్ 10 : పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఏపీ రాష్ట్రంలోని నందిగామలో ఆదివారం నిర్వహించిన 4వ జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో విద్యార్థినులు పాల్గొని విజయం సాధించారన్నారు.

విద్యార్థులందరికీ ఉచిత బస్‌పాస్‌లు అందించాలి

గరిడేపల్లి, డిసెంబర్ 10 : లింగ భేదం లేకుండా విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండలంలోని వెలిదండ గ్రామంలో ఆదివారం బైక్ ర్యాలీ తీశబూరు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలను నిర్లక్ష్యం చేసినా ఏ ప్రభుత్వమైనా కనుమరుగు అవుతుందన్నా రు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, సుందరయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ మోటర్ల సర్వీస్ వైర్లు చోరీ

రైతులకు రూ.4లక్షల వరకు నష్టం

పెద్దఅడిశర్లపల్లి డిసంబర్10: ఏఎమ్మార్పీ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ 7 వెంబడి ఉన్న వ్యవసాయ మోటర్ల సర్వీస్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. రైతులు తెలిపిన వివరాల మేరకు.. కాల్వకు ఇరువైపుల దాదాపు 2 కిలోమీట్లర్ల మేర ఉన్న దాదాపు 100మంది రైతులకు చెందిన వైర్లను స్టార్టర్ పెట్టె నుంచి కాల్వ లోపల మోటార్ వరకు ఉండే విలువైన తీగను కట్ చేశారు. తిరిగి వాటిని అదే కాల్వ వెంబడి కాల్చి అందులో ఉండే విలువైన అల్యూమినియ్ కాపర్ బయటకు తీశారు. ఈ తీగలు దాదాపు ఒక్కొక్క రైతుకు మూడు నుంచి నాలుగు వేల వరకు విలువ ఉంటుందని వాపోయారు. దీంతో రైతులు దాదాపు రూ.4లక్షల వరకు నష్టపోయినట్లు సమాచారం. రైతులు పోలీసులకు సమాచారం అందించడం తీగలు చోరీకి గురై ప్రాంతాన్ని వారు పరిశీలించారు. గతంలో కూడా ఇదే కాల్వ వెంబడి వ్యవసాయం మోటర్లు, తీగలు చోరీకి గురి కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

కోటి దీపోత్సవాన్ని విజయవంతం చేయాలి

- **ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్**

మాల్, డిసెంబర్ 10: కోటి దీపోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఆర్య వైశ్య రాష్ట్ర నాయకుడు ఊరే లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు చింతపల్లి మండలం గొడకొండ్ల పంచాయతీలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జగన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

అటవీ ప్రాంతాభివృద్ధికి కృషి

- **ఎఫ్ఆర్ఓ సాయిప్రకాశ్**

చందంపేట, డిసెంబర్ 10: మండలంలోని నల్లమల అటవీ ప్రాంతాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎఫ్ఆర్వో సాయి ప్రకాశ్ అన్నారు. ఆదివారం మండలంలోని చిత్రియాల, పెద్దమూల ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాలపేడలోని అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల సంరక్షణ కోసం వసతులను పర్యవేక్షించారు. అటవీ ప్రాంతంలో ఉన్న జంతువులను వేటాడరాదని, అక్రమంగా కలపను తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పిషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638